క్లుప్తంగా

సీవోఈలో కలెక్టర్ నిద్ర



సీవోఈలో నిద్రిస్తున్న కలెక్టర్, ఆర్డీవో

బెల్లంపల్లి: బెల్లంపల్లి ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ (సీవోఈ) కళాశాలలో శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ కుమార్‌దీపక్ బస చేశారు. సీవోఈలో విద్యాబోధన, వసతులు, ఇంటర్మీడియెట్, పదో తరగతి విద్యార్థుల ప్రిపరేషన్ తదితర అంశాలను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్, ఆర్డీవో పి.హరికృష్ణ నిద్రకు ఉపక్రమించారు. ఎంపీడీవో మహేందర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

'పాఠశాల'పై చర్యలు తీసుకోవాలి

మందమర్రిరూరల్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కనీస సౌకర్యాలు లేకుండా అర్హత లేని ఉపాధ్యాయులతో నడిపిస్తున్న స్థానిక పాత బస్టాండ్ ఏరియాలోని ఓ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని మండల విద్యావనరుల కేంద్రంలోని సిబ్బందికి శుక్రవారం టీవీజేఎస్ జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్‌కుమార్ వినతిపత్రం అందించారు. యాజమాన్యం విద్యను వ్యాపారం చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తుందని ఆరోపించారు. ఆయన వెంట టీవీఎస్ జిల్లా అధ్యక్షుడు రేగుంట క్రాంతికుమార్ ఉన్నారు.

'ఆర్థికసాయం అందించండి'

మందమర్రిరూరల్: రంజాన్ మాసం సందర్భంగా ప్రభుత్వం ద్వారా ముస్లింలకు ఆర్థిక సాయం అందించాలని మందమర్రికి చెందిన పలువురు ముస్లింలు శుక్రవారం మంచిర్యాలలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ కుమార్‌దీపక్‌కు వినతిపత్రం అందించారు. ఎండీ అబ్బాస్, ఫిరోజ్ ఖాన్, నసీరొద్దీన్, మజార్ సలావొద్దీన్, ఖాజామొయినొద్దీన్ ఉన్నారు.

'ఎమ్మెల్యే వినోద్‌పై విమర్శలు తగవు'

బెల్లంపల్లి: బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌పై బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండీ అఫ్జల్ విమర్శలు చేయడం తగదని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, టీపీసీసీ సభ్యుడు చిలుముల శంకర్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు చిన్నరాజం, మాజీ కౌన్సెలర్ బండి ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే స్థానికులకు అందుబాటులో ఉండటం లేదని, కార్యకర్తలు, ప్రజల సమస్యలను పరిష్కరించడం లేదని తప్పుడు విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న అఫ్జల్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

ఎస్సైపై చర్యలు తీసుకోవాలని వినతి

నస్పూర్: ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో భా గంగా పోలింగ్ రోజు అకారణంగా తనపై మూడు కేసులు నమోదు చేసిన సీసీసీ నస్పూర్ ఎస్సై సుగుణాకర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి కుర్రె చక్రవర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్‌తో కలిసి రామగుండం ఎన్‌టీపీసీ గెస్టుహౌజ్‌లో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్‌కు వినతిపత్రం అందజేశారు. కమిషన్ సభ్యుడు స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారన్నారు.

సమయపాలన పాటించాలి

దండేపల్లి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానాల వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని జిల్లా వైద్యాధికారి హరీశ్‌రాజ్ సూచించారు. దండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్, వైద్యుడు వంశీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జనరిక్ ఔషధాలు ముఖ్యపాత్ర

జన్నారం: ఆరోగ్య సంరక్షణలో జనరిక్ ఔషధాలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని డీఎంహెచ్‌వో డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. శుక్రవారం జన్నారం మండల కేంద్రంలో ప్రధానమంత్రి భారతీయ జనరిక్ ఔషధ కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.అనిత ఉపవైద్యాధికారి ప్రశాంతి, డీపీఓ పద్మ, వైద్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చెన్నూర్‌రూరల్: మండలంలోని ఆస్నాద సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కొమ్మెర ఏఈ కొట్టె శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 8 నుంచి ఉదయం10గంటల వరకు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

భీమారం: మండలంలోని పలు గ్రామాలకు శనివారం ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శంకర్ తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

ఘనంగా మహిళా దినోత్సవం

• కేక్ కట్ చేసి సంబరాలు



భీమారం: సంబరాలు జరుపుకుంటున్న మహిళలు

భీమారం: మండల కేంద్రంలోని ఎస్‌బీఐ ఆధ్వర్యంలో శుక్రవారం పొదుపు సంఘాల మహిళలు ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈమేరకు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కాగా బ్యాంక్ మేనేజర్ సుబ్బారెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ అజయ్, ఐకేపీ ఏపీఎం త్రియంబక్‌లు పాల్గొన్నారు.

నర్సింగాపూర్ పాఠశాలలో..

మండలంలోని నర్సింగాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం ప్రమీల, ఉపాధ్యాయురాలు బాలేశ్వరి, విద్యాకమిటీ చైర్మన్ పెద్దల మాధవి, మధ్యాహ్న భోజన కార్మికురాలు చంద్రకళని సన్మానించారు.

కోటపల్లి: మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవులవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం సయింపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏఏపీసీ చైర్మన్ సువర్ణ, కోమలత, హెల్త్ ఆఫీసర్ హిరణ్మయి, ఆశ వర్కర్ సుమలత, వంట మహిళలు సమ్మక్క, లక్ష్మి, ఉపాధ్యాయులు అర్చన, విక్టోరియా, రాణి, సంధ్యారాణి, భాగ్యలక్ష్మిలను ఘనంగా సన్మానించారు.

బెల్లంపల్లిరూరల్: ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిత్యకృత్యంగా ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి మహిళలు పురుషులతో సమానంగా ముందుకు సాగాలని పలువురు మహిళలు పేర్కొన్నారు. శుక్రవారం బెల్లంపల్లి మండలం మాల గురిజాల గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ పంచాయతీ, సెర్ప్, ఐసీడీఎస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి కిరణ్, వీవోఏ భాగ్య, అంగన్‌వాడీ టీచర్లు మంగావతి, వెంకటలక్ష్మి, ఎంపీపీఎస్ ఉపాధ్యాయురాలు శాంతి, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మెప్మా ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలకు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఆటల పోటీలు నిర్వహించారు. పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా ఆటల పోటీల్లో గెలిచిన మహిళలకు బహుమతుల ప్రదానం చేస్తామని మెప్మా టీఎంసీ రఘురాం తెలిపారు.

చెన్నూర్‌రూరల్: మండలంలోని ఎల్లక్కపేట గ్రామంలోని చెన్నూర్ నీటి పారుదల కార్యాలయంలో శుక్రవారం ఈఈ బి.విష్ణుప్రసాద్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. నీటిపారుదల శాఖ మహిళా ఉద్యోగులను సన్మానించి మోమెంటోలు అందజేశారు. డిప్యూటీ ఈఈ సీహెచ్. వెంకటస్వామి, ఏఈ తిరుపతి పాల్గొన్నారు.

మంచిర్యాలటౌన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను హైదరాబాద్‌లోని టీఎన్జీవో భవన్‌లో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా, మంచిర్యాల జిల్లా టీఎన్జీవోస్ మహిళా నేతలు పాల్గొన్నారు. జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు గడియారం శ్రీహరి, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షురాలు కేజియా రాణి, సంయుక్త కార్యదర్శి సునీత, సభ్యులు పద్మజ, విజయలు పాల్గొన్నారు.



బెల్లంపల్లిరూరల్: వేడుకలు నిర్వహిస్తున్న మహిళలు

మంచిర్యాలఅర్బన్: స్థానిక గౌతమినగర్‌కు చెందిన మహిళలు రాళ్లపేట్ రోడ్ నంబర్1లో మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

బెల్లంపల్లి: అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని శుక్రవారం బెల్లంపల్లి నంబర్2 ఇన్‌క్లెయిన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భాస్కరి శ్రీలత, ఉపాధ్యాయులు గౌరి, సరోజ, షబానా, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు వి.రాజశేఖర్, ఉమాకాంత్, రమేశ్, రవి, ఫిజికల్ డైరెక్టర్ చాంద్‌పాషా సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాలఅగ్రికల్చర్: విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా న్యూట్రిషన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సరైన పోషణ-ఆరోగ్య తెలంగాణ సమన్వయ సమావేశానికి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచి అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంవో శ్రీధర్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిల్, సీడీపీవోలు విజయలక్ష్మి, స్వరూపారాణి, జిల్లా సమన్వయకర్త బి రజిత పాల్గొన్నారు.

అవసరాలకు ఇసుక లభ్యత

ప్రభుత్వ అభివృద్ధి పనులు, ప్రజల అవసరాలకు సరిపడా ఇసుక లభ్యతను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా పంచాయతీ, టీజీఏటీడీసీ, భూగర్భ జల, గ్రామీణ నీటి సరఫరా ఐఅండ్‌కార్డ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. టీజీఏఐడీసీ ప్రాజెక్టు అధికారి శ్రీకాంత్, భూగర్భ జల శాఖ అధికారి ఎం.దివ్య, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌పై విస్తృత ప్రచారం చేయాలి

ఎల్‌ఆర్‌ఎస్–2020 పథకంలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులు రుసుం చెల్లించే విధంగా విస్తృత ప్రచారం చేపట్టాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం.దానకిశోర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ కార్యదర్శి బుద్ధప్రకాష్ జ్యోతితో కలిసి ఎంపిక చేసిన జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రిజిస్ట్రార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దానకిశోర్ మాట్లాడుతూ ఈ నెల 31నాటికి పూర్తి ఫీజు చెల్లించినట్లయితే 25శాతం రాయితీకి అవకాశం ఉందని తెలిపారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ దరఖాస్తుదారులకు ఫోన్ చేసి రుసం చెల్లింపు వివరాలు తెలియజేస్తున్నారని తెలిపారు.

సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ప్రారంభం



సెంట్రల్ లైటింగ్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేక్

జైపూర్: హైదరాబాద్ –ఇందారం రాజీవ్ రహదారి నిర్వహణ చేపడుతున్న హెచ్‌కేఆర్ కంపెనీ ఇందారం వద్ద ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి శుక్రవారం ప్రారంభించారు. ఇటీవల ఇందారం వద్ద తరుచూ ప్రమాదాలు చోటు చేసుకోవడం, వాహనదారులు ఇబ్బందులు గురికావడంపై శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్ హెచ్‌కేఆర్ సంస్థ అధికారులపై కేసులు నమోదు చేయడంతో స్పందించి లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి, కలెక్టర్ కుమార్‌దీపక్‌తో కలిసి పవర్‌ప్లాంటులో చెన్నూర్ నియోజకవర్గస్థాయి అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. ఏసీపీ వెంకటేశ్వర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

గనులబాట పట్టిన విద్యార్థులు



ఇందారం ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు

జైపూర్: మండలంలోని ఇందారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు గనుల బాట పట్టారు. శుక్రవారం ఇందారం ఓపెన్‌కాస్టు గనిని సందర్శించి బొగ్గు తవ్వకాన్ని, సరఫరా విధానాన్ని పరిశీలించారు. 150మీటర్ల నుంచి బొగ్గును తవ్వి తీయడం, రవాణా చేసే పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఓపెన్‌కాస్ట్ వ్యూ పాయింట్ నుంచి విద్యార్థులు ఆసక్తికరంగా బొగ్గు తవ్వకాలను పరిశీలించారు. అనంతరం అండర్‌గ్రౌండ్ మైనింగ్ కూడా పరిశీలించారు. ఓపెన్‌కాస్ట్ మేనేజర్ రవికుమార్, ఉపాధ్యాయులు రమాదేవి, సంధ్యారాణి, మంజుల, పద్మ, రమేశ్, రవీందర్ పాల్గొన్నారు.

'లాంగ్‌వాల్ ప్రాజెక్టుకు అనుకూలంగా మాట్లాడటం సిగ్గుచేటు'



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

బెల్లంపల్లి: రైతులకు నష్టం కలిగించే శాంతిఖని లాంగ్‌వాల్ ప్రాజెక్టుకు అనుకూలంగా కొందరు సింగరేణి కార్మిక సంఘాల నాయకులు మాట్లాడటం సిగ్గుచేటని బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి బత్తుల రవి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగతి సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ చింతం స్వామి అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీబీజీకేఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, బెల్లంపల్లికి చెందిన చిప్ప నర్సయ్య సింగరేణి అధికారులతో కుమ్మక్కై శాంతిఖని లాంగ్‌వాల్ ప్రాజెక్టు ఏర్పాటుపై సానుకూలంగా మాట్లాడారన్నారు. ప్రభావిత గ్రామాల ప్రజలు, రైతుల ఇబ్బందులు తెలుసుకోకుండా సింగరేణికి వత్తాసు పలకడం సరికాదన్నారు. నాయకులు పెట్టెం రాయలింగు, గోమాస భీమయ్య, ఆర్.మహేశ్వర్‌రావు, జంగపల్లి స్వామి, పాయవేని సత్యనారాయణ, డి.సత్యనారాయణ, మోతిలాల్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

ఒకరి మృతదేహం లభ్యం

కాసిపేట: కాసిపేట పోలీసుస్టేషన్ పరిధిలోని సోమగూడంలో దేవాపూర్ రోడ్డు పక్కన శుక్రవారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. రోడ్డు పక్కన ఆటో స్టాండ్ వెనుకాల 45 నుంచి 50 ఏళ్ల వయస్సు గల మగ వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌కు సమాచారం అందించారు. ఆయన అక్కడికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. మృతుడు సోమగూడం పరిసర ప్రాంతాల్లో భిక్షాటన చేస్తూ ఉండేవాడని తెలిసింది. మృతుడి శరీరంపై ఎరుపు, తెలుపు, నలుపు గీతల చొక్కా, బూడిద కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని బెల్లంపల్లి ఆస్పత్రికి తరలించి మార్చురీ గదిలో భద్రపర్చారు. పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా మృతుడి వివరాలు తెలిస్తే సెల్ 8712656571 నంబర్‌లో సమాచారం అందించాలని సూచించారు.

వాహనం ఢీకొని మహిళ మృతి

మంచిర్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన చిట్యాల నర్సమ్మను శుక్రవారం గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందింది. సీఐ ప్రమోద్‌రావు కథనం ప్రకారం.. నర్సమ్మ (59) కూలీ పని చేసుకుంటూ జీవనం సాగించేది. రోజు మాదిరిగానే పనికి వెళ్తుండగా అమరవాది ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద వెనుక వైపు నుంచి వస్తున్న వాహనం అతి వేగంగా ఢీకొనడంతో ఆమె తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి మనవడు మంతెన సాయి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

చెత్త వేయొద్దని గ్రామస్తుల ఆందోళన



నిరసన తెలుపుతున్న పెద్దనపల్లి గ్రామస్తులు

కాసిపేట: బెల్లంపల్లి మున్సిపాలిటీకి చెందిన చెత్తను పెద్దనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దనపల్లి మార్గంలో వేయవద్దని గ్రామస్తులు శుక్రవారం చెత్త ట్రాక్టర్లను అడ్డుకొని రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. కొద్ది రోజులుగా మున్సిపాలిటీలోని చెత్త వేస్తూ నిప్పంటించడంతో దుర్వాసనతో పాటు పొగ వల్ల ఇబ్బందులకు గురవుతున్నట్లు వాపోయారు. పలుమార్లు ఆందోళనలు నిర్వహించామని, చెత్త తరలింపు నిలిపివేస్తామని హామీ ఇచ్చిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావుతో ఫోన్‌లో మాట్లాడించారు. చెత్త వేయకుండా చూస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

కళ్లంపల్లి అడవుల్లో కార్చిచ్చు



మంటలను అదుపు చేస్తున్న అధికారి దయాకర్

వేమనపల్లి: ఎండాకాలం తీవ్రత పెరగనే లేదు అడవుల్లో కార్చిచ్చు బీభత్సం సృష్టిస్తుంది. మండలంలోని ఒడ్డుగూడం అటవీ సెక్షన్ కళ్లంపల్లి బీట్‌లోని బుడుగుగుట్టపై రెండు రోజులుగా మంటలు చెలరేగుతున్నాయి. విషయం తెలుసుకున్న కుశ్నపల్లి అటవీ రేంజ్ అధికారి దయాకర్ అక్కడికి చేరుకుని మంటలార్పే ప్రయత్నం చేశారు. సెక్షన్ అధికారి బేగ్, బేస్ క్యాంప్ సిబ్బంది వెంకటి, మహేశ్, రవితోపాటు గ్రామస్తులు కలిసి మంటలార్పేందుకు నాలుగు గంటలు శ్రమించారు. బ్లోజర్ యంత్రాల సహాయంతో రాలిన ఆకులను చెల్లాచెదురు చేస్తూ మంటల తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేశారు. ఎట్టకేలకు మంటలు అదుపులోకి రావడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. అటవీ సమీప గ్రామాల ప్రజలు అడవిలోకి వెళ్లి నిప్పు పెట్టకూడదని రేంజ్ అధికారి హెచ్చరించారు.

ప్రభుత్వ ఐటీఐలో అప్రెంటిషిప్ మేళా

మంచిర్యాలఅర్బన్: మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐలో ఈనెల 10న ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్న ఐటీఐ ప్రిన్సిపాల్ రమేశ్ తెలిపారు. ఆయా కంపెనీల్లో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, వెల్డర్, టర్నర్, కోపా, మెకానిక్ డీజిల్, మోకానిక్ మోటర్ వెహికల్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్‌ల ట్రేడ్‌లలో 242 ఖాళీలున్నాయని పేర్కొన్నారు. సిర్పూర్ పేపర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, షెల్డర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఆదర్శ ఆటో మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కరీంనగర్, కేఈఎం ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్, బాలాజీ సర్వీసెస్ (వీగార్డు) మంచిర్యాలలో 242 ఖాళీలున్నాయని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు స్టైఫండ్ చెల్లిస్తారన్నారు. ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు పూర్తి వివరాలకు మంచిర్యాల ఐటీఐలో సంప్రదించాలన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

దండేపల్లి: జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మండలంలోని పలు గ్రామాల జీపీ కార్మికులు డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రసాద్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందించారు. నవీన్, రాజలింగు, భూమేష్, సత్తన్న, మురళి, లక్ష్మిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కమాండెంట్‌గా పదోన్నతి

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం గుడిపేట 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్ ఇన్‌చార్జి కమాండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న పి.వెంకటరాములు కమాండెంట్‌గా పదోన్నతి పొందారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత ముఖ్య సలహాదారు శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతి పొందిన వెంకటరాములు మాట్లాడుతూ పదోన్నతి తనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. వెంకటరాములను బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ టి.కాళిదాసు, యూనిట్ మెడికల్ అధికారి సంతోశ్‌సింగ్, బెటాలియన్ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలతో అభినందించారు.

గుడుంబా పట్టివేత

భీమారం: మండల కేంద్రం సమీపంలోని మైసమ్మ వాడకు చెందిన బుక్యా వెంకటేశ్ ఇంటిపై శుక్రవారం దాడి చేసి 5లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్వేత తెలిపారు. గుడుంబా విక్రయిస్తున్నట్లు తెలిస్తే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్సై సూచించారు. సిబ్బంది లస్మయ్య పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడాకారులకు సన్మానం

మంచిర్యాలటౌన్: ఈ నెల 16వ తేదీ నుంచి 23వ తేదీ వరకు గోవాలో జరిగే జాతీయస్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌కు ఎంపికైన మంచిర్యాల జిల్లా క్రీడాకారులు పళ్లెం రాజలింగు, బోనగిరి హర్షవర్ధన్‌లను శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల ముఖేశ్ గౌడ్, కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యక్షులు భాస్కర్ల వాసు, ఉపేందర్, ఒలంపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రాంచందర్, బాక్సింగ్ కోచ్ రాజేశ్, బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రమోహన్ గౌడ్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు కృష్ణ, రాజలింగు, హర్షవర్ధన్, లక్ష్మీనారాయణ, మహేశ్, రవి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలి

బెల్లంపల్లి: బెల్లంపల్లిలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని ఎంసీపీఐ (యూ) నాయకులు కోరారు. శుక్రవారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, సహాయ కార్యదర్శి వెంకటేశ్ ఏసీపీ ఎ.రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. పాత బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతుందన్నారు. తగిన చర్యలు తీసుకోవాలని ఏసీపీని కోరారు. నాయకులు రమేశ్, సతీశ్, రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ బ్రిడ్జి నిర్మించాలి

రామకృష్ణాపూర్: మంచిర్యాల –మందమర్రి మార్గం మధ్యలోని బొక్కలగుట్ట వద్ద అండర్‌బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణకు వినతిపత్రం అందించారు. పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపతి రాజయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా శుక్రవారం ఎంపీ పరామర్శించారు. ఈ సందర్భంగా బొక్కలగుట్ట గ్రామస్తులు సమస్య పరిష్కరించాలని కోరారు.

పోలీసుల తనిఖీలు

భీమిని: నిషేధిత పత్తి విత్తనాల నిర్మూలనకు ఎస్సై విజయ్‌కుమార్ సిబ్బందితో కలిసి పలు గ్రామాల్లో శుక్రవారం తనిఖీలు చేపట్టారు. మండలంలోని పెద్దపేట, మమిడిగూడ గ్రామాల్లో తనిఖీలు చేపట్టారు.

అధికారులకు అభినందనలు

జైపూర్: వేలాలలో గత నెల 26 నుంచి మహాశివరాత్రి పండుగ సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించిన వేలాల మల్లన్న స్వామి జాతర విజయంతం చేసిన అధికారులను ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి అభినందనలు తెలిపారు. సుమారు 4లక్షల మంది భక్తులు జాతరకు తరలిరాగా జాతరలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేసిన సిబ్బందిని అభినందించారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, ఎంపీవో శ్రీపతిబాపురావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ, వేలాల ప్రత్యేక అధికారి విద్యసాగర్‌రావు, ఎస్సై శ్రీధర్, అధికారులు ఉన్నారు.

రేపు చెన్నూర్‌లో పుస్తకావిష్కరణ

చెన్నూర్: చెన్నూర్ పట్టణంలోని గోదావరి రోడ్డులో గల అన్నపూర్ణ అంజుమన్ సాంబయ్య మహావాది స్మారక భవనంలో ఆదివారం ఉదయం 11.30 గంటలకు మంచిర్యాల జిల్లా సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో సీతా చరితం, రుక్మిణి కళ్యాణం పుస్తకావిష్కరణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కొమ్మెర విశ్వేశ్వర్‌శర్మ తెలిపారు. పుస్తకావిష్కరణ మహోత్సవానికి హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ దేవరాజు రాంబాబు హాజరవుతారని పేర్కొన్నారు. పుస్తకావిష్కరణ కార్యక్రమానికి కవులు, కళాకారులు హాజరు కావాలని కోరారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

చెన్నూర్: చెన్నూర్ పట్టణంలో బండారి రాజేశ్వరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 15 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించినట్లు వైద్యుడు అభిషేక్ చిందం తెలిపారు. ఈనెల 10న ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ బండారి లక్ష్మణ్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

'బీసీలను చైతన్యం చేయడంలో విజయం సాధించాం'

పాతమంచిర్యాల: ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీలను చైతన్యం చేయడంతో నైతిక విజయం సాధించామని తీన్మార్ మల్లన్న టీం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహేశ్ వర్మ అన్నారు. జిల్లా కేంద్రంలో బీసీ సంఘాల నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. టీం మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షుడు చుంచు రాజ్‌కిరణ్, జిల్లా ఉపాధ్యక్షుడు పాకాల దినకర్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జిల్లా కార్యదర్శి దీపక్, టీం సభ్యులు సాయి, కిరణ్, శ్రావణ్, బీసీ జేఏసీ నాయకులు మనోహర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు అందజేత

దండేపల్లి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలోని పదోతరగతి విద్యార్థులకు శ్రీచిలుకూరి బాలాజీ ప్రధాన అర్చకులు ఆత్మారాం మహారాజ్ శుక్రవారం పెన్నులను అందించారు. పెన్నులకు చిలుకూరి బాలాజీ ఆలయంతో పాటు, బాసర సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసినట్లు పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఆహ్లాదం పంచేలా మొక్కలు'



మొక్కలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలో నిర్మించిన మహాప్రస్థానంలో ఆహ్లాదం పంచేలా మొక్కలు నాటుతున్నట్లు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని మహాప్రస్థానాన్ని శుక్రవారం ఎమ్మెల్యే పరిశీలించారు. మహాప్రస్థానం ఆవరణలో నాటిన అందమైన మొక్కలతో పాటు, ఖాళీ ప్రదేశంలో ఏర్పాటు చేసిన గ్రీనరీని ఎమ్మెల్యే పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. నాటిన మొక్కలను సంరక్షించేలా చూడాలని, మహాప్రస్థానం పచ్చదనంతో ఉంచాలని ఆదేశించారు.

నష్టపరిహారం అందించాలని వినతి

మంచిర్యాలఅగ్రికల్చర్: శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్ శుక్రవారం సమీకృత కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్‌లకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ జైపూర్ మండలం రామారావు పేట గ్రామపంచాయితీ గుత్త దారుపల్లి ఓపెన్ కాస్ట్ నిర్వాసితులకు ఇప్పటివరకు పూర్తి స్థాయిలో నష్ట పరిహారం అందలేదన్నారు. నిర్వాసితులకు తాత్కాలికంగా సింగరేణి క్వార్టర్స్ కేటాయించారని, ప్రస్తుతం బెదిరించి ఖాళీ చేయిస్తున్నారన్నారు. రాజేందర్, రామకృష్ణ, కిష్టయ్య, విజయలక్ష్మి, పోచమ్, లక్ష్మి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.